తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
5 జూన్ 2025
పేజీలు : 08



# సర్వ సభ్య సమావేశం ప్రశాంతం



## మొదటిసారి సమావేశానికి అధ్యక్షత వహించిన డిప్యూటీ మేయర్

డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మొదటిసారి సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆమె బర్త్ అండ్ డెత్ అంశంపై సమర్థవంతంగా చర్చ నిర్వహించారు. సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు అధికారులతో సమాధానాలు ఇప్పించా రు. టీ బ్రేక్ తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సమావేశాన్ని కొనసాగించారు.

- పహల్గాం ఉగ్ర దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలిపిన సభ్యులు
- నగర అభివృద్ధికి సమన్వయ కృషి అవసరం: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- ముందస్తు మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్‌కు ప్రాధాన్యత
- జోనల్ సమీక్ష సమావేశాలతో సమస్యల పరిష్కారం
- స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల అభివృద్ధిపై చర్చ
- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మొదటిసారి అధ్యక్షత

**హైదరాబాద్ సిటీ, జూన్ 04 (జనంసాక్షి):** నగర అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం జీహెచ్ ఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన 11వ సాధారణ సమావేశం ఉదయం 10:46 గంటలకు మేయర్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సమావేశంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు పహల్గాంలో అమాయక ప్రజలపై నిర్వహించిన కిరాతక దాడిని సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు మరియు వారి ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.

సమావేశం ప్రారంభానికి ముందు మేయర్ గద్వాల్ విజయ లక్ష్మి మాట్లాడుతూ, జీహెచ్ఎంసీలో మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఆమె ప్రస్తావించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత అందరిపై ఉందని, అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయాలని ఆమె కోరారు. ముందస్తు మాన్సూన్ శానిటేషన్ డ్రైవ్ ద్వారా ప్రతి గల్లీని పరిశుభ్రం చేసి, సీజనల్ వ్యాధులను నివారించడమే లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయ డానికి స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు భాగస్వామ్యం కావాలని ఆమె అధికారులను ఆదేశించారు. నగరంలోని జోన్లవారీగా సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని, ఎల్బీనగర్ జోన్‌లో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్లు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని మేయర్ వివరించారు. ఇతర జోన్లలో కూడా శానిటేషన్, డి-సిల్టింగ్, నాలా అభివృద్ధి, మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేసేందుకు అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మొఘల్‌పుర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ప్రభుత్వ కార్యాలయం ఉండటం వల్ల క్రీడాకారులకు అంతరాయం కలుగుతోందని, ఆ కార్యాలయాన్ని తక్షణం తొలగించాలని కార్పొరేటర్ సయ్యద్ సోహెల్ ఖాద్రీ కోరారు. కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోయినుద్దీన్, జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ సామగ్రిని ముందస్తుగా అందించాలని సూచించారు. ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్, కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి చేయాలని కోరారు. ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నందున యువతకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అంబర్‌పేట్ కార్పొరేటర్ విజయ్ కుమార్, అంబర్‌పేట్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో కోచ్ లేరని తెలిపారు. వనస్థలిపురం ప్రభుత్వ ప్లే గ్రౌండ్‌లో ప్రైవేట్ వ్యక్తులు స్కేటింగ్ రుసుము వసూలు చేస్తున్నారని కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో పేదలు ఎక్కువగా ఉన్నారని, ఇందిర మ్మ ఇళ్లను స్థానికంగా అందించాలని, దూర ప్రాంతాల్లో కాకుండా చూడాలని సూచించారు. గతంలో నిర్మించిన డబు ల్ బెడ్‌రూమ్ ఇళ్లలో మౌలిక సదుపాయాలు సరిగా లేవని, దీనిపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు. కొత్త కాలనీ లలో భవిష్యత్తు ప్రణాళికతో మౌలిక సదుపాయా లు కల్పించా లని, ఎస్ఎన్‌డీపీ ద్వారా నాలా అభివృద్ధి పనులు చేపట్టాలని, పార్కులను కాపాడాలని సూచించారు. వర్షా కాలంలో అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా జలమం డలి, జీహెచ్ ఎంసీ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, రైల్వే లైన్ల వద్ద ప్రమాదాలను నివారించేందుకు అండర్‌పాస్‌ల నిర్మాణానికి రైల్వే శాఖ నిధులు మంజూరు చేయాలని తెలిపారు.

రాష్ట్రంలో రెండవ అధికార భాష ఉర్దూ కాగా, నగరంలోని కొన్ని ఫ్లైఓవర్లకు ఉర్దూ భాషలో పేర్లు ఏర్పాటు చేయడం లేదని ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ అన్నారు. వెంటనే ఫ్లైఓవర్లకు ఉర్దూ భాషలో బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ సమావేశంలో జపాన్ బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారు సమావేశం ముగిసే వరకు సభ తీరును పరిశీలించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్, శానిటేషన్, బర్త్ అండ్ డెత్, వీధి లైట్లు, డి-సిల్టింగ్, అడ్వర్టైజ్మెంట్ వంటి అంశాలపై సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు.

సమావేశంలో ఎంపీలు ఈటెల రాజేందర్, రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు విజయశాంతి, బల్మూరి వెంకట్, మిర్జా రియాజ్ ఉల్ హస్సన్ ఎఫెంది, మిర్జా రహమత్ బేగ్, అద్దంకి దయాకర్, ఎమ్మెల్యేలు జుల్ఫికర్ అలీ, మాజీద్ హుస్సేన్, కౌసర్ మోయినుద్దీన్, రాజశేఖర్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, కమీషనర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కమీషనర్లు స్నేహ శబరీష్, వేణుగోపాల్, వేణుగోపాల్ రెడ్డి, పంకజ, సుభద్ర, మెయింటెనెన్స్ సీఈ సహదేవ్ రత్నాకర్, ప్రాజెక్ట్ సీఈ భాస్కర్ రెడ్డి, జోనల్ కమీషనర్లు అపూర్వ్ చౌహాన్, హేమంత్ కేశవ్ పాటిల్, హేమంత్ సహదేవ్ రావు, రవికిరణ్, వెంకన్న, సెక్రటరీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.





## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఆకట్టుకున్న రాధాకృష్ణుల నృత్యం

**రాజేంద్రనగర్, జూన్ 4 (జనంసాక్షి) :**
హిమాయత్ నగర్ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం కూచిపూడి నృత్యం నిర్వహించారు. ఈ నృత్యంలో శ్రీకృష్ణ వేషధారణలో హరణ్య , రాధా వేషధారణలో ది స్లేట్ స్కూల్‌కి చెందిన అవార్ సుప్రజలు బృందావనంలో ఆడి పాడి అలనాటి రాధాకృష్ణుల మధుర గానామృతంతో మైమరిపించారు.



**మోమిన్‌పేట, జూన్ 4 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి ఆధ్వర్యంలో, హైదరాబాద్‌లోని శ్రీ వేద వ్యాస సేవా సంస్థ వేద పండితులు బుధవారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను వికారాబాద్ క్యాంప్ కార్యాలయంలో బ్రాహ్మణ వేద మంత్రోచ్ఛారణతో ఘనంగా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా వేమారెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు అపూర్వమైన కృషి చేసిన మహోన్నత వ్యక్తి గడ్డం ప్రసాద్ కుమార్ అని కొనియాడారు. తెలంగాణ శాసనసభ స్పీకర్‌గా ప్రతిపక్షాల మన్ననలు పొందుతూ, మంచి పేరు సంపాదించిన ప్రసాద్ కుమా ర్, మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి, ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు సేవలు అందిం చాలని ఆకాంక్షించారు. వేద పండితుల ఆశీర్వాదం అనేది గర్వించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేద వ్యాస సేవా సంస్థ ప్రతినిధి కలగా రాఘవ, చాకలి బాలకృష్ణ, జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్ గౌడ్, మోమిన్‌పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలంలోని అత్యధికంగా 1140 ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యాయి



**శంషాబాద్, జూన్ 4 (జనంసాక్షి) :** శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను ఎంపీడీవో మున్ని వ్యవసాయ అధికారి శ్వేత ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ 85మంది లబ్ధిదారు లకు ధృవీకరణ పత్రాలను అందజేసి సంబంధిత ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ చేశారు. సంబంధిత అధికారి ఎంపీడీవో మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాలు అందిన నెల రోజుల లోపల నిర్మాణ పనులు మొదలు పెట్టాలన్నారు. శంషాబాద్ మండలానికి ఎమ్మెల్యే చొరవ చూపడంతో అత్యధికంగా 1140 ఇందిరమ్మ గృహాలు శాంక్షన్ అయ్యాయి. 400 స్క్వేర్ ఫీట్లు తప్పకుండా కిచెన్ బాత్రూం తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రభుత్వం 400 స్క్వేర్ ఫీట్లతో పాటు 100 స్క్వేర్ ఫీట్లు అదనంగా పెంచుకోవడానికి అవకాశం కల్పించారు. ఈ అవకాశాన్ని నిరుపేద ప్రజలు సద్వినియోగపరుచుకోవాలన్నారు. స్థలం ఉండి ఇల్లు లేని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేదోడి సొంతింటి కలలను నెరవేరిచేందుకు ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తోంది.పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా భావించి సంక్షేమ పథకాలను ఒకటి ఒకటిగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను సమయ అనుకూలంగా ఒకటి తర్వాత ఒకటి నెరవేరుస్తూ ముంముందుకెళ్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పేద ప్రజల ఇంటి నిర్మాణానికి రూ. 500000 లక్షల రూపాయల కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందన్నారు. ప్రతి ఒక్క ఇల్లు లేని నిరుపేదకు ఇందిరమ్మ గృహాలు అందించేంత వరకు ప్రక్రియ నడుస్తుందన్నారు. ఇంకా రాని వారు ఎవరైనా ఉంటే అధికారులు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నిరటి తన్విరాజ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జెల్ పల్లి నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరటి రాజు, సొసైటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్, శేఖర్ యాదవ్, కోటేశ్వర్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, శ్రీనివాస్, అశోక్, విశ్వనాథం, అశోక్, శ్రీధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**కేశంపేట్, మే 4 (జనంసాక్షి) :** భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రంతోపాటు లే మామిడి , తుర్కలపల్లి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి లబ్ధిదారులకు ప్రోసిడింగ్లను అందజేశారు. అనంతరం లేమామిడి గ్రామ రైతు వేదికలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. ఇండ్లు లేని పేదవాడి సొంతింటి కళ నెరవేరాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు తమ భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తమైందన్నారు. గత ప్రభుత్వం ధరణి చట్టం తీసుకుని వచ్చి వీఆర్వో వ్యవస్థతో పాటు తహసీల్దార్ లకు భూ సమస్యలను పరిష్కరించే అధికారాలను తొలగించిందన్నారు. ఏళ్ల తరబడి రైతుల సమస్యల పరిష్కారం కాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆరోపించారు. ధరణి పోర్టల్ పూర్తిగా కల్పకుంట్ల చట్టం గా మారిందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూభారతి చట్టాన్ని తీసుకొని వచ్చారన్నారు. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు సులభతరంగా పరిష్కారం అవుతాయన్నారు. రెవిన్యూ సదస్సులో భాగంగా రెవెన్యూ అధికారులు రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. స్వీకరించిన దరఖాస్తులను అధికారులు పరిశీలించి త్వరలో పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ , తహసిల్దార్ ఆజాం అలీ , ఇంచార్జ్ ఎంపీడీవో కిష్టయ్య , కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ , భాస్కర్ గౌడ్, నాయకులు బీస కరుణాకర్ రెడ్డి , వై. గిరి యాదవ్ , యెన్నం శ్రీధర్ రెడ్డి , రాఘవేందర్ రావ్, ఎస్. రూప్లా నాయక్, రావుల పెంటయ్య, లక్ష్మయ్య, రమేష్, కోడూరు రాములు, బండేల రాజేందర్ రెడ్డి, త్రిప్పిశెట్టి సుదర్శన్ , తుమ్మల గోపాల్, గుండె గళ్ళ అంజయ్య , తుక్కుగూడెం ఆనంద్ రెడ్డి , ఆయిలాపురం హరీశ్వర్ రెడ్డి, సుందరయ్య,పాండు, నరసింహ, ప్రకాష్ గౌడ్, రంగు శంకర్, రఘుపతి, కడ్తాల శ్రీధర్ , అమేర్, రాఘవేందర్, హజహార్, మల్లేష్ యాదవ్, బాలాజీ, ముత్యాలు , అఖిల్ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు వేగవంతం

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి
- బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**బొంరాస్ పేట,జూన్ 4 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజక వర్గం వేగవంతంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో రూ.2.95 కోట్ల వ్యయంతో మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జయ కృష్ణ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాంచంద్ర రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాము లు గౌడ్, ప్రవీణ్ కుమార్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు,మురళిగౌడ్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడి 50వ వివాహ మహోత్సవ వేడుకలు

- హాజరైన కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి



**బొంరాస్ పేట, జూన్ 4(జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పోలీస్ నారాయణమ్మ అంజిల్ రెడ్డి దంపతుల 50వ వివాహ మహోత్సవ వేడుకలు బుధవారం పరిగి పట్టణంలోని స్వాగత్ రెసిడెన్సిలో ఘనంగా జరిగా యి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ జయకృష్ణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రాములు గౌడ్,మల్లేష్, నరసింహనాయుడు, కిష్టప్ప భీమయ్య గౌడ్ తదితరులు దంపతులను ఆశీర్వదించారు.

## జూన్ 11న ఆలయ భూముల లీజుపై వేలం



**ఉప్పల్ జూన్ 04 (జనంసాక్షి):** రామంతపూర్ ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధీనంలోని రామంతాపూర్ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ భూముల లీజుపై వేలం నిర్వహించనున్నారు. సర్వే నంబర్ 91/1, 91/2లో గల 27 గుంటల భూమి, సర్వే నంబర్ 216/1, 216/2లో గల 800 గజాల భూమిని 3 ఏళ్లకు లీజుకు ఇవ్వడానికి జూన్ 11న ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి సురేందర్ తెలిపారు. ఆసక్తి గలవారు ఆలయానికి రావాలని సూచించారు.

## దుష్యంత్ శ్రీధర్‌తో రాంరాజ్ కాటన్ భాగస్వామ్యం



**ఖైరతాబాద్, జూన్ 04 (జనంసాక్షి) :** ఆధ్యాత్మిక వారసత్వాన్ని, భారతీయ సంస్కృ తిని ప్రతిబింబిం చే ఆచార్య పంచకం పం చెకు ప్రాచుర్యం కల్పించే లక్ష్యంతో సనా తన ధర్మం యొక్క లోతైన జ్ఞానం, విస్తృ త ఆధిపత్యం, ప్రాచీన జ్ఞానాన్ని సమకాలీన సాందర్భ్యానికి అనువది ంచిన కృషికి ఘన బహుమతులను పొందిన దుష్యంత్ శ్రీధర్ తో విల క్షణ మైన భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు రాంరాజ్ కాటన్ సాంస్కృ తిక వ్యవస్థాపకులు కెఆర్.నాగ రాజన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ దుష్యంత్ శ్రీధర్ భారతీయ ఇతిహాసాలు, గ్రంథాలపై తన తెలివైన ఉపన్యాసాల ద్వారా తరత రాల ప్రేక్షకులను ప్రేరేపించి, నిమగ్నం చేసి, సాంస్కృతిక సంర క్షణ రంగంలో ఒక విశిష్ట స్వరంగా నిలబడ్డారని పేర్కొన్నారు. రామ రాజ్ కాటన్ అనేది పంచె పర్యాయ పదంగా నిలి చిన సంస్థ అన్నా రు. భారతదేశం అంతటా 4 వేల రకాల పంచెల తయారీ, విక్రయ కార్యకలాపాల్లో కొనసాగుతున్నామని పేర్కొన్నారు. ఈ విస్తృత శ్రేణిలో పంచకచం పంచె గురువులు, ఆచార్యుల కోసం ప్రత్యేకంగా రూపొం దించ బడుతుందన్నారు. ఏపీ, తెలంగాణతో పాటు దక్షిణ భారత దేశాన్ని దాటి, ఈ ఉత్పత్తిని ప్రపంచ వేదిక పైకి తీసుకెళ్లడం తమ లక్ష్యంగా అనుకున్నప్పుడు దుష్యంత్ శ్రీధర్ సహజ ఎంపికగా నిలిచా రని పేర్కొన్నారు. ఇది సనాతన ధర్మం, భారతీయ సాంస్కృతిక వారసత్వం, శాస్త్రీయంగా ధరించగలిగే స్థిరత్వం పట్ల పరస్పర గౌరవాన్ని సూచించే రెండు ఆధ్యాత్మిక శక్తుల సమ్మేళనం అన్నారు. దుష్యంత్ శ్రీధర్ మాట్లాడుతూ దేశ సంస్కృతిని పరిరక్షించడానికి, ప్రోత్సహించడానికి, నేటి యువత సాంప్రదాయ దుస్తులను ధరించి మన పూర్వీకులు జీవించిన విలువలను కొనసాగించాలని ఆకాంక్షించారు.

## స్కూల్ యూనిఫాంల పంపిణీ



**రాజేంద్రనగర్,జూన్4(జనంసాక్షి):** రాజేంద్రనగర్ మండల పరిధిలో ఉన్న 46 ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల్లో చదువు తున్న విద్యార్థులకు 10,035 స్కూలు యూనిఫాంలు యుసిడి, జిహె చ్ఎంసి, రాజేంద్రనగర్, పిఓ.ఎ. స్వాతిల అధ్వర్యంలో సకాలంలో పాఠశాలలకు అందజేశారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం తీసుకోవాలి

- డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్



**మోమిన్ పేట జూన్ 4 (జనంసాక్షి):** దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను భూభారతి రెవెన్యూ సదస్సులో సద్వినియోగం చేసు కోవాలని డిప్యూటీ తహసిల్దార్ సురేష్ కుమార్ పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కారానికి ఈ సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ గౌడ్ మహేష్ గౌడ్ రాజు సునీత రాందాస్ పాల్గొన్నారు.

## అన్నదానం మహా దానం : అఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ జూన్ 04 (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ బుధవారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అఫ్జల్ ఫౌండేషన్ ద్వారా అన్నదానం కార్యక్రమం నిర్వహిం చటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఇదే తృప్తి, ఆనందం ఈ ఫౌండేషన్‌కు సహాయం చేసే వారికి కూడా ఉంటుందని,అందుకే సేవా కార్యక్రమాలు చేస్తున్న తనను బాసటగా ఉంటే మరిన్ని మంచి కార్యక్రమాలు చేయడానికి వీలుం టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్‌తో పాటు నాయకులు పి నర్సింహారెడ్డి, మహ్మద్‌నిసార్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు.

## అంబేద్కరనగర్లో కబ్జాదారుల నుంచి వెంకన్న గుడి స్థలాన్ని కాపాడండి

- అధికారులకు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధుల ఫిర్యాదు



**బోడుప్పల్ జూన్ 04 (జనంసాక్షి):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్నగర్ చౌరస్తా వద్ద ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి గుడి స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఊరటి మహేశ్ నేతృత్వంలో పలువురు కాలనీ ప్రతినిధులు మున్సిపల్ కమీషనర్కు, మేడిపల్లి తహసీల్దారుకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కాలనీ చౌరస్తాలో శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి కోసం వదిలిన ఈ స్థలాన్ని కొంతమంది దర్జాగా కబ్జా చేసుకునేందుకు అక్కడ ఉన్న బండరాళ్లను తొలగించే పనిలో ఉన్నారని, అధికారులు వెంటనే స్పందించి గుడి స్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడాలని విన్నవించారు. గతంలో ఇక్కడ నిర్మాణం చేపట్టినా అధికారులు కూల్చివేశారని. కాని ఇప్పుడు కబ్జాదారులు ఏకంగా ప్రహారీని నిర్మించి, మున్సిపల్ కార్యాలయం నుంచి ఇంటినంబర్ను తెచ్చుకున్నార న్నారు. మున్సిపల్ సిబ్బంది ఏవిధంగా గుడి స్థలానికి ఇంటినంబర్ను కేటాయిస్తారని ఊరటి మహేశ్ ప్రశ్నించారు. గుడిస్థలాన్ని కబ్జాకు గురికాకుండా కాపాడుకునేందుకు కాలనీవాసులంతా సంఘటితంగా పోరాడుతామని మ హేశ్ వెల్లడించారు. అయితే గుడి స్థలం కబ్జా వ్యవహారం వెనుక అధికార పార్టీకి చెందిన నాయకులు అండగా ఉండటంవల్లనే కబ్జాదారులు బరితెగించి పనులను ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గుడికోసం వదిలిన స్థలం కబ్జాకాకుండా అవసరమైన చర్యలు తీసుకో వాలని విజ్ఞప్తి చేశారు.

## మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్ జన్మదిన వేడుకలు



**మర్పల్లి జూన్ 4 (జనంసాక్షి):** మాజీ ఎమ్మెల్యే, వికారాబాద్ జిల్లా బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్ ఆయురారోగ్యాలతో ఉండాలని మర్ప ల్లి భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పబ్బే మధుకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గ్రామాలలో ఆనంద్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకు న్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు అంద జేశారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేశారు. వికారా బాద్‌లో ఆనంద్ ఇంటికి వెళ్ళి శాలువాతో సత్కరించి పుష్పగుచమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ పోరాట యోధుడు రావి నారాయణరెడ్డికి ఘన నివాళులు

- సామిడి శేఖర్ రెడ్డి



**హయత్ నగర్, జూన్ 4 (జనంసాక్షి):** తెలంగాణ సాయుధ పోరాట దిక్సూచి పద్మభూషణ్ రావి నారాయణరెడ్డి 118వ జయంతి సందర్భంగా హయత్ నగర్ మండల పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి శేషరాజుపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి హాజరై, వారి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రావి నారాయణ రెడ్డి కీలక పాత్ర పోషించారని వారు కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం తో పాటు, రైతాంగ హక్కుల కోసం పోరాడిన అరుదైన నాయకుడని వారు తెలిపారు. స్వతంత్ర భారతదేశ తొలి ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నుంచి ప్రధాని నెహ్రూ కంటే ఎక్కువ మెజారిటీతో గెలిచిన చరిత్ర సృష్టించారని వారు గుర్తుచేశారు. ప్రజాస్వామ్య విలువలకు, ప్రజల సంక్షేమానికి, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల సాధనకు వారు చేసిన కృషి మరువలేనిదని వారు అన్నారు. రైతాంగ సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ, రావి నారాయణరెడ్డి జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, మర్రి శోభన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సామిడి వంశి వర్ధన్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్యదర్శి సక్రు నాయక్, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు మందుల కృష్ణ, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ అధ్యక్ష, కార్యదర్శులు సుజాత, సరిత, శాఖ కార్యదర్శులు అరుణ, సౌజన్య, సుమతి, ఆదిలక్ష్మి, శివ జ్యోతి, సౌజన్య, రాములు, జయంత్, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనిగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం

– ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జూన్ 04 (జనంసాక్షి):** ఉప్పల్ స్వరూప్ నగర్‌లోని కనిగిరి వెంకటేశ్వర స్వామి దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ధర్మకర్తలుగా బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలుగా బిక్కుమాల రమేష్ గుప్తా , చింతలకుంట శ్రీనివాసరెడ్డి , కొన్నాని అంజిరెడ్డి , యానోజు నరసింహ చారి , పూజారి హనుమంతు , షామీర్పేట్ రాకేష్ రెడ్డి , సుడుగు భాస్కర్ రెడ్డి , ఆనంద్ ప్రభు నాగారం గాయత్రి దేవి, గజ్జల వెంకట్ రెడ్డి , వంక పవన్ కుమార్ , కందాడి సత్తిరెడ్డి , కే శ్రీనివాస్, ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ నేపథ్యంలో ఆలయ ట్రస్టీ బోర్డు ప్రథమ కమిటీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈ ఓ వెంకన్న , డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోదుగు శేఖర్ రెడ్డి , మోదుగు మోహన్ రెడ్డి , చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,బిక్కుమల్ల అంజయ్య గుప్తా , పూజల ప్రభాకర్,ఈగ అంజయ్య ముదిరాజ్ ,తెలకల మోహన్ రెడ్డి , బజారు జగన్నాథ గౌడ్ , ఆకిటి ఆగం రెడ్డి , భాస్కర్ రెడ్డి,బాబురావు, భూసం రఘునాథరెడ్డి , నాగారం వెంకటేష్, మాశెట్టి రాఘవేంద్ర ,సతి , బజార్ నవీన్ గౌడ్, ఉప్పల్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఇతర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం
- ప్రభుత్వ పాఠశాలలో కేజీ తరగతులు ప్రారంభించాలి
- మండల అధ్యక్షులు రమేష్




**కుల్కచర్ల, జూన్ 4(జనంసాక్షి):** ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని టీఎస్ యూటీఎఫ్ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వెంకటరత్నం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బడి ఈడు గల పిల్లల్ని ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని, ఫీజుల భారం తగ్గించుకుందాం అనే సంకల్పంతో టీఎస్ యుటిఎఫ్ వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీపు జాతర బడిబాట కార్యక్రమం రెండవ రోజు కుల్కచర్ల మండలానికి రావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రైవేటు విద్యా వ్యాపారం విచ్చలవిడిగా ఉందని, పిల్లల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య అందించాలని ఆకాంక్షతో తల్లిదండ్రులు ప్రైవేటు బడుల వైపు మొగ్గ చూపుతున్నారని వాటిని ప్రైవేటు విద్యాసంస్థలు సొమ్ము చేసుకుంటున్నారని చెప్పారు. చదువుల నాణ్యతలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని,ప్రవేట్ విద్యా వ్యవస్థలు తల్లిదండ్రులను మభ్యపెడు తున్నారనితెలిపారు. ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టమని తెలియజేసారు. మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు అంటే కేజీ తరగతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు రత్నం, ముత్యప్పా, కృష్ణవేణి, సుశీలమ్మ మండల ప్రధానకార్యదర్శి వెంకటేష్, చౌడాపూర్ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ అజ్మత్, రాములు, బాలకృష్ణ, బసప్ప, నర్సిములు, శ్రీనివాస్, కృష్ణ, బాలు, యాదగిరి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని ఉపయోగించుకోవాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ జూన్ 4 (జనంసాక్షి):** ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. బుధవారం గాజులరామారం డివిజన్ భవాని నగర్ కు చెందిన వై నర్సమ్మ, చింతల్ ద్వారకా నగర్ కు చెందిన బింగి ఆంజనేయులు, కొంపల్లి మున్సిపాలిటీకి చెందిన శ్వేత లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన వివేకానంద గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి లబ్ధిదారులకు ఎల్ఓసి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందితో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం చూసే అర్హులైన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి సహాయ నిధిని వాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి, గోపాల కృష్ణ, ప్రతాపరెడ్డి, వై పాండు, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# మోరంగపల్లి గ్రామంలో ఘనంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలు

- శాసనసభాపతి ప్రసాద్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలి
- మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్



**మోమిన్ పేట జూన్ 4 (జనంసాక్షి):** మోమిన్ పేట మండల పరిధిలోని మోరంగపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం మోమిన్ పెట్ మండల పరిధిలోని మురంగపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభాపతి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని అన్నారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అందరి వాడని, అందరితో కలిసిమెలిసి ఉండే వ్యక్తి అని అన్నారు. ఎంపీపీగా మొదలైన ఆయన రాజకీయ ప్రస్థానం ఎమ్మెల్యేగా, మంత్రిగా, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతిగా కొనసాగుతున్నాడని అన్నారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. గడ్డం ప్రసాద్ కుమార్ పిలిస్తే పలికే నాయకుడని, వికారాబాద్ నియోజకవర్గ ప్రజలను తమ సొంత కుటుంబం లాగా చూసుకునే మనసున్న నాయకుడని కొనియాడారు. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని మొరంగపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు ఎన్కతల వెంకటయ్య, మానయ్య, మాజీ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, బావల కాడి వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు, మురంగపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రసాద్ కుమార్ అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిగా ప్రతి పల్లెను తట్టిన ప్రజా నాయకుడు డాక్టర్ మెతుకు ఆనంద్

- బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపూరం శ్రీనివాస్



**వికారాబాద్ జూన్ 4 (జనంసాక్షి):** బుధవారం నాడు బంట్వారం మండల కేంద్రంలో, వికారాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మెతుకు ఆనంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ నాయకులు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించుకున్నారు, మండల కేంద్రంలో కేక్ కటింగ్ చేసి అనంతరం వికారాబాద్ నుండి అనంతగిరి దేవాలయం శ్రీ అనంత పద్మనాభ స్వామి ఆలయం వరకు ర్యాలీగా వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి, జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అల్లాపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికై వికారాబాద్ చరిత్రలో ఎమ్మెల్యేగా ప్రతి గ్రామాన్ని ప్రతి వీధిని సందర్శించిన ఖ్యాతి డాక్టర్ మెతుకు ఆనంద్ కు దక్కుతుందని, మీతో నేను కార్యక్రమంతో ప్రతి పల్లెను తట్టి సమస్యల పరిష్కారానికి వారు చేసిన కృషి ప్రతి మనిషికి గుర్తుండి పోతుందన్నారు, ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం ఎన్నికై ప్రజల కోసం పనిచేసిన ప్రజానాయకుడు డాక్టర్ మెతుకు ఆనంద్ రాబోయే రోజుల్లో మళ్లీ ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటూ మండల ప్రజల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు ఖాజా పాషా, ప్రధాన కార్యదర్శులు మబ్బు రాజు, బి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు బల్వంత్ రెడ్డి, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు నర్సిములు, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, సుధాకర్ గౌడ్, ఎర్ర ఆనంతి, ఖలీమ్ పాషా, ఏలియా, లాజర్, నర్సిములు, మౌలానా, అశోక్, సుదర్శన్, ఖదీర్, శ్రీకాంత్, నరేష్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**మొయినాబాద్ జూన్04 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సభావతి గడ్డం ప్రసాద్ కుమార్‌కు బుధవారం జన్మదినం సందర్భంగా మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు, చేవెళ్ల ఇన్చార్జి భరత్‌లతో కలిసి గడ్డం ప్రసాద్ కుమార్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా శాలువాలు, పూలమాలలతో మొయినాబాద్ మండలం నుంచి కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీష్, వెంకటాపూర్ మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మానయ్య, నాయకులు మోత్కుపల్లి రాములు, హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన పల్లగొల్ల అశోక్ యాదవ్ జైపాల్ రెడ్డి, మాడి వెంకట్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులతో కలిసి గడ్డం ప్రసాద్ కుమార్ ను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన విఠల్ నాయక్



**తాండూరు జూన్ 4(జనంసాక్షి):** తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కు తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, వినాయక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి చైర్మన్ వర్త్య విఠల్ నాయక్‌పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయు రారోగ్యాలతో, సుఖ సంతోషాలతో మీరు చిరకాలం ప్రజాసేవలో కొనసా గాలని విఠల్ నాయక్ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. అదేవిధంగా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలోనాయకులు, ఉన్నారు.

## జవహర్ నగర్‌లో 100 రోజుల కార్యాచరణ ప్రారంభం

– డ్రైనేజ్ శుభ్రత, వీధికుక్కల పట్టింపు



**జవహర్ నగర్, జూన్ 4 (జనంసాక్షి):** మున్సిపల్ కార్పొరేషన్ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు మంగళవారం మునిసిపల్ కమిషనర్ ఎన్. వసంత ఆధ్వర్యంలో మహిళా సంఘాలతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు డ్రైనేజ్ వ్యవస్థ శుభ్రత, వీధికుక్కల పట్టింపు, తడి – పొడి చెత్త వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ మాధవచారి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ సందీప్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మధుర మీనాక్షి, శ్రీ వీరభద్ర స్వామి బోనాల మహోత్సవంలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్ జూన్ 4 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, షాపూర్ నగర్ ,రోడమేస్త్రి నగర్ లోని మధుర మీనాక్షి, వీరభద్ర స్వామి బోనాల మహోత్సవం కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఆలయకమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి



**కుల్కచర్ల, జూన్ 4 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం అమలు చేస్తున్న భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి అన్నారు.మంగళవారం మండలంలోని పుట్టపహాడ్ గ్రామంలో రెండవ రోజు భూభారతి రెవిన్యూ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూ సమస్యలను పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు.ఈనెల 20 వరకు అన్నీ గ్రామాల్లో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నందున ఏదైనా సమస్య ఉంటే ప్రశాంతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీటీ చంద్రశేఖర్,గిర్ధవారీలు ఖాజా, రవీందర్ చారి,సిబ్బంది స్వప్న, అనిత, శ్రీనివాస్, లక్ష్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి పంట పొలాలలోకి దూసుకుపోయిన ఆర్టీసీ బస్సు

- ప్రయాణికు...సురక్షితం
- వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో సంఘటన



**తాండూరు జూన్ 4(జనంసాక్షి):** అదుపుతప్పి పంట పొలాలలోకి దూసుకుపోయిన ఆర్టీసీ బస్సు సంఘటన బుధవారం యాలాల మండలం గోరెపల్లి గ్రామ సమాచారం పంలో చోటుచేసుకుంది. ప్రయాణీకులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు ఆర్టీసీ బస్సు కోత్తురు నుంచి దేవనూర్ మీదుగా బయలుదేరింది.గోరెపల్లి గెటుసమీపంలో బస్సు అదుపుతప్పిపంటపోలాలలోకి దూసుకుపోయింది.డ్రైవర్ చాకచక్యంతో వ్యవరించడంతో ప్రయాణికులకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. బస్సులో సుమారు 50 నుంచి75మంది ప్రయాణిస్తున్నారు.డ్రైవర్ కు జరిగిన సంఘటన పై వివరణ కోరగా బస్సు స్టీరింగ్ మరియు కమాన్ పట్టిలు విరగడంతో బస్సు అదుపు తప్పిందని ముందుగానే గ్రహించి బస్సును పంటపోలాలలోకి మల్లించడం జరిగిందన్నారు.ఈ ప్రమా దంలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేవని వివరించారు.

## సంకల్పశక్తి సేవా సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**కుత్బుల్లాపూర్ జూన్ 4 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం షాపూర్ నగర్‌లో బంగారు తెలంగాణ సంకల్ప శక్తి సేవా సంఘం ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బి శ్రీనివాస్ మాట్లాడుతూ ట్రస్టును ఏర్పాటు చేసి 11 సంవత్సరాలు గడిచిన సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్ర మాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తాను స్వతహాగా నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ప్రతినిత్యం ఎంతోమంది అనాథ పిల్లలకు ఉచితంగా క్షవరం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బంటు ప్రవీణ్, రేనయ్య, పరమేష్, నరేందర్, జగన్ పాల్గొన్నారు.